# ప్రజాశక్తి

బుధవారం 4 అక్టోబర్ 2023 | 8 పేజీలు







ఎన్‌టిఆర్ | కృష్ణా




బ్లాక్‌డేలో భాగంగా విజయవాడలో ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

## రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలి

**లఖింపూర్ ఖేరీ ఘటనపై బ్లాక్ డేలో నేతలు**

**ఉమ్మడి కృష్ణాజిల్లాలో నిరసనలు**


వార్తలు మెయిన్, లోపలి పేజీల్లో





వార్తలు లోపలి పేజీల్లో


మచిలీపట్నంలో నిర్వహించిన మానవహారంలో నేతలు, కార్మికులు, విజయవాడలో చేపట్టిన నిరసనలో నేతలు (అంతర్‌చిత్రం)

# కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలి

**డబ్ల్యుఎఫ్‌టియు ఆవిర్భావ దినోత్సవంలో నేతలు • విజయవాడ, మచిలీపట్నంలో మానవహారాలు**

## గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు : కలెక్టర్ డిల్లీరావు

**ప్రజాశక్తి - విజయవాడ :** విద్యుత్ వాహనాల వినియోగంతో శబ్ద, వాతావరణ కాలుష్యాన్ని నివారించడంతో పాటు, ఖర్చు కూడా తగ్గుతుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇంధన పరిరక్షణ మిషన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లో ఈనెల 13వ తేదీ వరకు నిర్వహించే విద్యుత్ ద్విచక్ర వాహనాల ప్రదర్శనను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఇంధన భద్రతను పెంచి శబ్ద, వాతావారణ కాలుష్యాలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ వాహనాల వినియోగానికి


(మిగతా 6లో)




విద్యుత్ ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

## 'గడపగడపకూ మన ప్రభుత్వం'పై సమీక్ష

**ప్రజాశక్తి - విజయవాడ**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించి చేపడుతున్న పనులలో ప్రగతిని చూపాలని కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమ ప్రగతిని మంగళవారం ఆయన నగరంలోని తన క్యాంప్ కార్యాయలయం నుండి పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, నగర పాలక సంస్థ, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్లతో జూమ్‌కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయా శాఖల పరిధిలో 1100 పనులు చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయని, వీటిలో ఇప్పటికే 347కు పైగా పనులు పూర్తి చేశామని చెప్పారు. వివిధ దశలలో ఉన్న 595 పనులను త్వరగా పూర్తి చేయాలని, ఇంకా ప్రారంభం కానివాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

## చేనేతల సమస్యల పరిష్కారానికి కృషి

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్

**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి**

వచ్చే ఎన్నికల్లో అవినీతికి తావులేని పార్టీలను అధికారంలోకి తీసుకు వస్తేనే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. నాలుగో విడత వారాహి విజయయాత్రలో భాగంగా కృష్ణాజిల్లాలో పర్యటిస్తున్న ఆయన మూడోరోజు మంగళవారం కృష్ణాజిల్లా మచిలీపట్నం సువర్ణ కళ్యాణ మండపంలో "జనవాణి-జనసేన భరోసా" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాబోయే జనసేన-టిడిపి సంకీర్ణ ప్రభుత్వం చేనేత కార్మికులకు సువర్ణ దినాలను తీసుకువస్తుందని తెలిపారు. స్మార్ట్ మీటర్లకు రూ.7 వేల కోట్లు ఖర్చుచేసిన ప్రభుత్వం...రాష్ట్రంలో 1.95 కోట్ల ఇళ్లకు సంబంధించి విద్యుత్ మీటర్లు పరిశీలించే 4 వేల మంది మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయం చూపకుండా



వినతిపత్రాలు స్వీకరిస్తున్న పవన్ కళ్యాణ్

పనిదినాలు తగ్గించి వారి కుటుంబాలను రోడ్డున పడేస్తోందని విమర్శించారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీలను సిఎం నిలబెట్టుకోలేదన్నారు. మచిలీపట్నం తీర ప్రాంతంల్లోని ఇసుక దిబ్బలను స్థానిక వైసిపి నాయకులు అడ్డగోలుగా దోచేస్తున్నారని, దీంతో తుపాన్లు, సముద్ర ఆటుపోట్ల నుంచి రక్షణ కరువై వ్యవసాయ భూముల్లోకి ఉప్పునీరు చొచ్చుకు వస్తోందని అన్నారు. జలజీవన్ మిషన్ కేంద్ర పథకానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.7,500 కోట్లు విడుదల చేయకపోవడంతోనే గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్య నెలకొందన్నారు. రూ.8,660 కోట్ల ఆర్థిక సంఘం నిధులను పక్కదారి పట్టించడంతో పంచాయతీల్లో కనీస పనుల నిర్వహణకు కూడా నిధులు లేకుండా పోయాయన్నారు.

**జనవాణిలో 200 అర్జీలు**

మగ్గం వర్కుకు ఆదరణ లేకుండా పోయిందని, తన కుమారుడు, కోడలు అప్పుల భారం తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారని పెడనకు చెందిన చేనేత కార్మికుడు లోకనాథం వాపోయారు. ప్రభుత్వం ఏడాదికి రూ.24 వేలు ఇచ్చి రూ.75 వేల వరకు కార్మికుల నుంచి లాక్కుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల జీవితాలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు. తమ పనిదినాలను ప్రభుత్వం తగ్గించి ఆదాయంలో కోత పెడుతోందని విద్యుత్ మీటరు రీడర్లు, మచిలీపట్నం పోతేపల్లిలో రోజు విడిచి రోజు రెండు బిందెల నీరు మాత్రమే సరఫరా చేస్తున్నారని ఆ కాలనీ వాసులు, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని సమగ్రశిక్ష ఉద్యోగులు, సముద్ర తీరంలో ఇసుక గుట్టల తరలింపు తీర ప్రాంత ప్రజలు, పారామెడికల్ శిక్షణ, సర్టిఫికెట్లపై ఆర్‌ఎంపి, పిఎంపిలు, సదరం ధృవీకరణ పత్రాలు, పింఛన్ల సమస్యపై వికలాంగులు...ఇలా అనేక మంది జనవాణి-జనసేన భరోసా కార్యక్రమంలో 200 వరకు అర్జీలను అందించారు. అయితే బ్యాక్ పెయిన్ కారణంగా పవన్ కళ్యాణ్ కొన్ని అర్జీలను మాత్రమే తీసుకుని మధ్యలోనే నిష్క్రమించారు. దీంతో జనసేన నేతలు మిగిలిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత నాదెండ్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా తరగతి గదుల మరమ్మతులు

**ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లాలో మన బడి నాడు నేడు కింద చేపట్టిన మేజర్, మైనర్ రిపేర్ల వర్కులు వేగం పుంజుకున్నాయి. మేజర్, మైనర్ మరమ్మతుల కింద తరగతి గదుల మరమ్మతులు, టాయిలెట్‌లు రిపేర్లు, ఎలక్ట్రిఫికేషన్ పనులు చేపట్టారు. రెండో దశ కింద 586 పాఠశాలల్లో ఆధునీకరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. వీటిల్లో 385 తరగతి గదుల్లో పై కప్పుల రిపేర్లతో పాటు, ప్లాస్టరింగ్ మరమ్మతులు, ఫ్లోరింగ్, ప్లంత్ ప్రొటెక్షన్, సీలింగ్ ప్లాస్టరింగ్ వంటి మరమ్మతుల చేపట్టి విద్యార్థులకు మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు దాదాపు 70 శాతం వర్కులు పూర్తి అయ్యాయి. మంజూరైన వాటిల్లో 20 తరగతి గదులకు సంబంధించిన పనులు ఏపిఇడబ్ల్యూఐడిసి ఆధ్వర్యంలోను, 87 క్లాస్ రమ్స్ విఎంసి నేతృత్వంలోను, 95 తరగతి గదుల వర్కులు ఎస్ఎస్ ఆధ్వర్యంలోను, 73 క్లాస్ రూమ్‌ల పనులు పంచాయతీ రాజ్ విభాగం ఆధ్వర్యంలోను, 32 తరగతి గదుల వర్కులు ఏపిహెచ్ఇడి నేతృత్వంలోను, మరో 78 క్లాస్ రూమ్‌ల ఆధునీకరణ మరమ్మతుల పనులు ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టారు. ఇప్పటి వరకు 200 తరగతి గదుల పనులు వివిధ దశల్లో ఉండగా, 266 గదుల వర్కులు పూర్తి అయ్యాయి. ఇక 365 టాయిలెట్లలో మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. పై కప్పులు, ఫ్లోరింగ్, వాటర్ క్లోసెట్ రిపేర్లు, యూరినల్ బేసిన్స్, వాష్ బేసిన్స్, నీటి తొట్ల మరమ్మతులు, నీటిపైపుల, సెప్టిక్ ట్యాంకులు, ఇన్స్పెక్షన్ చాంబర్‌లు, కుళాయిలు, తలుపులు, కిటీకీలు తదితర మరమ్మతులు చేపట్టారు. ఇప్పటి వరకు 68 శాతం పనులు పూర్తి చేశారు. 242 మరుగు దొడ్ల పనులు కంప్లీట్ కాగా 123 టాయిలెట్ల వర్కులు వివిధ దశల్లో ఉన్నాయి. ఎలక్ట్రిఫికేషన్ కింద 395 పనులు చేపట్టారు. కరెంట్ పైపుల ఫిట్టింగ్, వైరింగ్, ఫ్యాన్లు, లైట్లు, సాకెట్‌లు, స్విచ్‌లు, కాపర్ లీడ్ వైర్, పంపిణీ బోర్డులు, ఇండిపెండెంట్ ఎర్తింగ్, వీధి లైట్లు ఏర్పాటు వంటి పనులు చేపట్టారు. ఈ పనులు కూడా ఆరు విభాగాల ఆధ్వర్యంలోనే కొనసాగుతున్నాయి. ఏపిఇడబ్ల్యూఐడిసి ఆధ్వర్యంలో 19, విఎంసి నేతృత్వంలో 89, పిహెచ్ఇడి కింద 36, ఎస్-ఎస్ పరిధిలో 97, ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో 78, పంచాయతీ రాజ్ కింద 76 వర్కులు జరుగుతున్నాయి. అయితే మరమ్మతులతో పోల్చితే విద్యుదీకరణ పనులు కాస్తా మందగొండిగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు 65 శాతం వర్కులు మాత్రమే పూర్తి చేయగలిగారు.

## పెయింటర్ శ్యామ్ మృతికి నివాళి



**మొగలరాజపురం :** అర్జున్ ఆర్ట్స్ ద్వారా ఆకట్టుకునే పెయింటింగ్స్ వేసిన చింతలపాటి శ్యామ్ (50) సోమవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతిచెందారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులున్నారు. ఆయన సోదరుడు చింతలపాటి మోజెస్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మొగలరాజపురం కమిటీ కోశాధికారిగా వున్నారు. మరణ వార్త తెలుసుకున్న సిపిఎం తూర్పు సిటీ కమిటీ మెంబర్ మురహరిరావు స్థానిక బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోమరవల్లి విజయ్, పరసాకిరణ్ తదితరులు ఆయన భౌతికకాయానికి నివాళు లర్పించారు. కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాల్యాద్రి, ఎన్టీఆర్ జిల్లా కెవిపిఎస్ కార్యదర్శి నటరాజ్, తూర్పు సిటీ కెవిపిఎస్ కార్యదర్శి క్రాంతికుమార్ అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** ప్రస్తుత ఆధునిక సమాజంలో వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని భారత వరి పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ యల్.వి.సుబ్బారావు అన్నారు. నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో హరిత విప్లవ కర్త యస్. స్వామినాథన్ జ్ఞాపకార్ధం సమావేశం మంగళవారం కళాశాల ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యల్.వి.సుబ్బారావు హరిత విప్లవంలో వచ్చిన మార్పులు, అలాగే వ్యవసాయ రంగం ప్రాధాన్యత, వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు గురించి తెలియచేశారు. అలాగే వ్యవసాయ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా చూస్తే మన దేశం ఏవిధంగా ఉందని ఏవిధమైన ప్రధాన పంటలు వాటి గురించి కలంకుషంగా తెలియచేశారు.

## స్టేట్ ఫుడ్ కమిషనర్ విస్తృత తనిఖీలు

**ప్రజాశక్తి మైలవరం :** ఏపీ స్టేట్ ఫుడ్ కమిషనర్ సిహెచ్.విజయ ప్రతాప్ రెడ్డి మైలవరం జి.కొండూరు మండలాల్లో పలు రేషన్ షాపులు, అంగన్వాడి సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలను మంగళవారం విస్తతంగా తనిఖీలు నిర్వహించారు. వెల్వడంలో నంబర్21 చౌక ధరల డిపోను తనిఖీ చేస్తుండగా ఎంబియు వాహన ఆపరేటర్ ఇంటింటికి తిరిగి రేషన్ అందించే సమయంలో ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారూ. అనంతరం స్థానిక సిడిపిఒ కార్యాలయంలో అంగన్వాడీలు, రేషన్ డీలర్లకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ 18 నెలల నుండి రాష్ట్రంలో విస్తతంగా తనిఖీలు చేస్తూ పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎస్సి, ఎస్టి బీసీ హాస్టల్స్‌లో ఇబ్బందులు పరిష్కారానికి కషి చేస్తున్నామన్నారు.

## గొట్టుముక్కలలో పారిశుధ్య పనులు

**ప్రజాశక్తి - కంచికచర్ల :** కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ధనలక్ష్మి కాలనీ దగ్గర నుండి జెసిబితో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలవలను పూడికతీత కార్యక్రమాలను సర్పంచ్ తుళ్ళి మళ్లీ రాజకుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్ ప్రారంభించారు. ధనలక్ష్మి కాలనీ వద్ద రోడ్డుకు ఇరువైపులా పెంటకుప్పలు చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీని నివారణకు రోడ్డు చెత్తను కాలువల కూడికను తీసి ట్రాక్టర్లకు లోడ్ చేసి బయటపరింటాకు తరలిస్తు న్నారు. గడ్డిని పిచ్చి మొక్కలను డోజర్‌తో తొలగిస్తున్నారు.

## నిందితులను శిక్షించాలని ర్యాలీ

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** భవ్యశ్రీ హత్య కేసులో నిందితులను వెంటనే శిక్షించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి రెడ్డిగూడెం హైస్కూల్ దగ్గరనుండి స్థానిక పెట్రోల్ బంకు వరకు జనసేన పార్టీ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెడ్డిగూడెం ప్రధాన కూడలిలో జనసేన పార్టీ రెడ్డిగూడెం మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఇలాంటివి జరగడం కొత్తేమీ కాదని ఎన్నిసార్లు ఇలాంటి దారుణాలు జరిగినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉంటుంది తప్ప ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు యం.ప్రసాదు రావు, బిసి నాయకులు పాల్గొన్నారు.

# బ్లాక్ డే నిరసనలు, వినతులు

**పెనుగంచిప్రోలు :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా మంగళవారం మండల కేంద్రంలో కార్మిక, రైతు సంఘాల పిలుపు మేరకు బ్లాక్ డే నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుకార్మిక సంఘాలు కౌలు రైతులు, మండల కార్యదర్శి వల్లబుదాసు.గురవయ్య సిఐటియు మండల కార్యదర్శి దారా.నాగేశ్వరావు మాట్లాడారు. 2021 అక్టోబర్ 3న ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని లకింపూర్ ఖేరిలో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న రైతులను కార్లతో తొక్కించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు నలుగురు రైతు ఉద్యమకారులను అత్యంత దారుణంగా, హత్య చేసినట్లు గుర్తుచేశారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కంచెపు గోపి, వేముల వీరబాబు, బండారు నాగరాజు, వేములకొండ వెంకట్రావు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కాకనబోయిన లింగారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోటా కష్ణ, రైతు సంఘం నాయకులు మార్తి నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు షేక్ గౌస్ మియా, ఎస్ రామనాథం, రావెళ్ళ శేషు, న్యాయవాది దాసరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. **తిరువూరు :** కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం సమీపంలో మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు నాగరాజు, రవి, సురేషు, కష్ణవేణి, కనక మ్మ ప్రజా సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో గాంధీ బొమ్మ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. **గంపలగూడెం:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, వినతిపత్రం సమర్పించారు. జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, నాయకులు గుంటుపల్లి వీరభద్రం, ఎం కుటుంబరావు పాల్గొన్నారు. **నందిగామ :** సిఐటియు ఆధ్వర్యంలో నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు గోపాల్, మున్సిపల్ యూని యన్ అధ్యక్షులు సలికేటి నరేష్, మాణిక్యం, రూతుమ్మ, నాగరాజు, రమేష్,సతీష్, కార్మికులు పాల్గొన్నారు.



నందిగామలో



పెనుగంచిప్రోలులో



జగ్గయ్యపేటలో



ఇబ్రహీంపట్నంలో



తిరువూరులో



గంపలగూడెంలో

# ప్రతి ఇంటికీ వైద్య సేవలు

**ప్రజాశక్తి - మైలవరం :** ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో సిఎం జగన్ అన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఎంపిపి ఇస్లావత్ ప్రసన్న రాణి అన్నారు. మండలంలోని పొందుగుల గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు కోటమ్మ, ఈవో రఫీ, ఆశ వర్కర్లు వైద్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, దానిలో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని బండిపాలెం గ్రామం వెల్నెస్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రజల ముంగిటకు మెరుగైన వైద్యం తీసుకురావడమే ప్రభుత్వ ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండల శ్రీనివాస్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ బజారు సాయి, మహిళా అధ్యక్షురాలు కాసరగడ్డ సీతమ్మ, సొసైటీ అధ్యక్షులు కాసరగడ్డ రామారావు, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు ధారావతు శ్యామల, నాయకులు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** మండల కేంద్రంలో సచివాలయం 3 పరిధిలో గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు ఓట్ల నాగమణి ఎన్టీఆర్ జిల్లా జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం డైరెక్టర్ మోతి బాబు, డాక్టర్ సుజని, డాక్టర్ ఇందిరా, డాక్టర్ రమేష్, డాక్టర్ వాసంతి, తహశీల్దార్ లక్ష్మి కళ్యాణి, ఎండిఒ ప్రసాద్, సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు చేని కుమారి బత్తుల రామారావు చేనికుమారి, తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం:** మంగళవారం గోసవీడులో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మొత్తం 623 మంది రోగులు పాల్గొన్నట్లు ఊటుకూరు, గంపలగూడెం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ సురేష్ ,డాక్టర్ శతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన రోగులకు వివిధ దశల్లో వైద్య పరీక్షలు నిర్వహించి, పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం నిర్ధారించిన వ్యాధులను బట్టి మందులు ఉచితంగా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎంపీడీవో, పాల్గొనగా మాత శిశు సంక్షేమ శాఖ అధికారులు ఈ ప్రాంగణంలో పోషక పదార్థాల ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. **నందిగామ :** నందిగామ, చౌటపల్లి ,పల్లగిరి తుర్లపాడు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో



మైలవరంలో

### జగనన్న ఆరోగ్య సురక్ష పై కమిషనర్ సమీక్ష


నందిగామ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.జయరాం ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్లు, సచివాలయ సిబ్బందితో ఈ నెల 5న చేపట్టబోవు 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సత్యవతి, సూపర్ వైజర్ ప్రసాద్ , కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పేటలో స్థానికులతో మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

# పలుచోట్ల గడపగడపకూ మన ప్రభుత్వం

**ప్రజాశక్తి - విజయవాడ :** స్థానిక 61వ డివిజన్ 262వ వార్డు సచివాలయ పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి వెంకట్రావుతో కలిసి ఎమ్మెల్యే మల్లాది విష్ణు నిర్వహించారు. వాంబేకాలనీ హెచ్3 బ్లాక్‌లో విస్తతంగా పర్యటించారు. ముఖ్యమంత్రి సంతకం చేసిన సంక్షేమ బుక్ లెట్లను అందజేయడంతో పాటు.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై స్థానికులకు అవగాహన కల్పించారు. 539 మందికి దస్తావేజులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల నుంచి వినతులపై అధికారులు, సచివాలయ సిబ్బంది కచ్చితంగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఎటిఆర్) సమర్పించాలని ఆదేశించారు. లేకుంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మరోవైపు నగర పౌరులు ఎవరైనా ఇతర ప్రాంతాల్లో మృతి చెంది స్థానికంగా అంత్యక్రియలు జరిగినట్లయితే... చుట్టుపక్కల ప్రజల పంచనామాతో వారికి ఇక్కడే డెత్ సర్టిఫికెట్ ఇచ్చేలా ఏప్రిల్ 18, 2022న రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ(ఇంజనీరింగ్) శ్రీనివాస్, నాయకులు నాళం బాబు, అలంపూర్ విజయ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** గతంలో ఓట్ల కోసం మాత్రమే ప్రజల ముందుకు వచ్చే ప్రజా ప్రతినిధులు నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజా సంక్షేమం తెలుసుకునేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలో 9వ సచివాలయం 21వ వార్డ్ అలసపూరి వారి వీధి, జెండా చెట్టు సెంటర్ నందు రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలతో కూడిన బ్రోచర్ ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



61వ డివిజన్‌లో ఎంఎల్‌ఎ విష్ణు


అవనిగడ్డలో...



బంటుమిల్లిలో...



గుడివాడలో...

# రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలి

## లఖింపూర్ ఖేరీ ఘటనపై బ్లాక్ డే

**ఉత్తరప్రదేశ్ లఖింపూర్ ఖేరీలో రైతుల మరణానికి కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్‌మిశ్రాను బర్తరఫ్ చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణాజిల్లా వ్యాప్తంగా బ్లాక్‌డే పాటించారు. నల్లబ్యాడ్జీలు, నల్లజెండాలతో నిరసన తెలిపారు. మానవహారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు ఉద్యమ విరమణ సందర్భంగా లఖింపూర్ ఖేరీ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపడతామని లిఖిత పూర్వక హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం దానిని తుంగలో తొక్కిందని విమర్శించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని చేసిన రైతాంగ ఉద్యమంలో 75 వేల మందిపై కేసులు పెట్టారని, ఆ కేసులను ఎత్తివేస్తామని చెప్పి ఇంత వరకు ఏ చర్యలూ తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లఖింపూర్ ఘటనలో మరణించిన నలుగురు రైతుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.**


ఉయ్యూరు సెంటర్లో నిరసన తెలుపుతున్న నాయకులు



గూడూరులో...


గన్నవరంలో...



కంకిపాడులో...

**ఉయ్యూరు:** నలుగురు రైతులను దారుణంగా కారుతో తొక్కించి చంపి రెండు సంవత్సరాలైనా బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఉయ్యూరులో నల్లజెండాలతో నిరసన ప్రదర్శన, ప్రధాన సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ మోటర్లకు విద్యుత్ మీటర్లు బిగించేందుకు పూనుకోవడం రైతుల మెడకు ఉరితాడు బిగించినట్టే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం మండల అధ్యక్షుడు కాకాని శ్రీనివాసరావు, తెలుగునాడు రైతుసంఘం నాయకుడు వడ్డే సాయిశోభన్, సిఐటియు నాయకులు బి.రాజేశ్, సజ్జా బాలగంగాధర్ పాల్గొన్నారు. **చల్లపల్లి:** స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యద్దనపూడి మధు, మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు బండారు కోటేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షురాలు సిహెచ్ గంగాభవాని తదితరులు పాల్గొన్నారు. వక్కలగడ్డలో రైతు సంఘాల సమన్వయ సమితి, ట్రేడ్ యూనియన్ జేసీసీ పిలుపు మేరకు బ్లాక్ డే, నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో అట్లూరి వెంకటేశ్వరరావు, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రాము, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు పాల్గొన్నారు. **కంకిపాడు:** పోరంకి సెంటర్లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, సిఐటియు పెనమలూరు మండలం కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులు, కార్మికుల వారికున్న హక్కులను కాలరాస్తూ బడా పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ ఊడిగం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్‌వలి, సిఐటియు మండల ఉపాధ్యక్షులు. ఖాసిం, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి అన్నవరపు శ్రీనివాసరావు, మాదు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కంకిపాడు బస్టాండ్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి టి నరేష్, కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు జె రవి, కెవిపిఎస్ కార్యదర్శి వై జోజి తదితరులు పాల్గొన్నారు. **పామర్రు :** ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పామర్రు డివిజన్ కార్యదర్శి ఓ గంగాధర్, ముళ్ళపూడి విల్సన్, ఐ రాజు పాల్గొన్నారు. **గన్నవరం:** గన్నవరంలో ప్రజా సంఘాల నాయకులు మోకాళ్లకు నల్ల గుడ్డలు కట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. **గూడూరు:** పెడన ఎమ్మార్వో కార్యాలయం దగ్గరలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు పంచల నరసింహారావు, తుమ్మా కొండయ్య, వరుదు దుర్గారావు పాల్గొన్నారు. **గుడివాడ :** గుడివాడ ఆటోనగర్ స్థూపం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ 2020 విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి టి.లక్ష్మణరావు, ఆర్.కొండ, మహిళా సంఘం పట్టణ ఉపాధ్యక్షురాలు బి.అరుణ, కెవిపిఎస్ నాయకులు బొంతు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెరుగుమాల విజయ్, పద్మరావు, దుంపల స్వామి, బి.శ్రీనివాసరావు, గౌరిపర్తి దుర్గారావు పాల్గొన్నారు. నందివాడ మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ సి పి రెడ్డి, పల్లపోతు నాంచారయ్య, జువ్వన బోయిన శేషయ్య, జె విజయ భాస్కర్, జె లీలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **తోట్లవల్లూరు :** తోట్లవల్లూరులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలపారు. ఈ కార్యక్రమంలో సేలం ప్రకాష్‌రావు, జుజ్జువరపు యోసేపు, అంబటి శ్రీను తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** పమిడిముక్కలలో నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం అధ్యక్షులు శొంఠి లక్ష్మణరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు రామాంజనేయులు, కొల్లి వెంకటరామయ్య, బంద్రపల్లి రాజేష్, కోసూరి శివనాగేంద్ర, నెమ్మది గోపాల్ పాల్గొన్నారు. **బంటుమిల్లి :** బంటుమిల్లి మండలంలో బ్లాక్ డే పాటించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు, పరుచూరి ధనశ్రీ, మాజేటి శ్రీనివాసరావు, లంకదాసుల అజయ్ గోష్, సుజ్ఞానం జనార్దన్‌రావు, మలిశెట్టి శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించి రాజీవ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు, అవనిగడ్డ మండల కార్యదర్శి ఎన్ అర్జున్‌రావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎ.నాగమణి, గాదె సుశీల, ఎం.రాణి తదితరులు పాల్గొన్నారు.



పామర్రులో...


పమిడిముక్కలలో...


పోరంకిలో...

## 'పవన్‌ను విమర్శించే అర్హత సింహాద్రికి లేదు'

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను విమర్శించే అర్హత ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుకు లేదని జనసేన పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాట ఇచ్చి మడం తిప్పినందుకు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి త్వరలోనే ఎర్రగడ్డకు చేరుకుంటారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ సభకు జనం లేరంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. తాను గెలిచిన వెంటనే అవుట్ పాల్ స్లూయిజ్ గేట్లకు మరమ్మతులు చేయిస్తానని, సమగ్ర తీర ప్రాంత ప్రజలకు తాగు, సాగునీరు సౌకర్యం కల్పిస్తానని, ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణం చేయిస్తానని, కోడూరు రోడ్డు నిర్మిస్తానని, 22ఎ నిషేధిత భూములకు విముక్తి కలిగిస్తానని మాట ఇచ్చి తప్పినందుకు ఎమ్మెల్యేను ఎర్రగడ్డకు పంపించాలన్నారు. ఇసుక, మట్టి, బుసక దోపిడి తప్ప అభివృద్ధి తెలియని ఎమ్మెల్యే ఓటమి భయంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు కటికల వసంత్, అడపా ప్రభాకర్, కమిలి సాయి భార్గవ తదితరులు పాల్గొన్నారు.

## 'సజ్జల క్షమాపణ చెప్పాలి'

**ప్రజాశక్తి-గుడివాడ:** కమూనిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి భేషరత్‌గా వెంటనే క్షమాపణ చేప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కార్లు స్టాండు సమీపంలోని సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయం అయిందన్నారు. పోలీసులతో కార్మికులపై, ప్రతిపక్షనేతలపై అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని మోసం

### పోలీసుల అదుపులో నిందితులు

**ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:** పోస్టల్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాపులపాడు మండలం బొమ్మలూరు వాసులు పోస్టల్ శాఖలో ఉద్యోగాల పేరుతో ఒక ముఠా చేతిలో మోసపోయారు. ఉద్యోగం కోసం ఐదు లక్షల రూపాయలు ముఠా సభ్యులు తీసుకున్నారని ఉద్యోగం కోసం ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించలేదని బాధితులు తెలిపారు. మోసపోయిన బాధితులు హనుమాన్ జంక్షన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా పోలీస్ విచారణ చేపట్టారు. ఒంగోలుకు చెందిన శాంతి స్వరూప్, విజయవాడ గొల్లపూడి చెందిన చైతన్య, నూజివీడుకు చెందిన ప్రదీప్ మరి కొందరు ఒక ముఠాగా ఏర్పడి నిరుద్యోగులకు గాలం వేసి లక్షల రూపాయల సొమ్ము కా చేశారు.బాధితులు ఫిర్యాదు మేరకు హనుమాన్ జంక్షన్ పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## కుట్రలో భాగమే చంద్రబాబు అరెస్టు : కొనకళ్ల

**ప్రజాశక్తి-గుడివాడ :** మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 21 వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం టిడిపి సాంస్కృతిక విభాగాం నాయకలు చేస్తున్న దీక్షలను ప్రారంభించిన రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు వ్యతిరేకంగా విదేశాల్లోని ప్రజలు సైతం నిరసనలు తెలుపుతున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను చూసి విసుగెత్తిన ప్రజలు, ఎప్పుడు ఎన్నికలు జరిగినా తిరిగి చంద్రబాబును అధికారంలోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్మాసిరావు, కంచర్ల సుధాకార్, మజ్జాడ నాగరాజు, బేల్లంకొండ ఏడుకొండలు, యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మీ, కొల్లి రమ్య, మాదాల సునీత పాల్గొన్నారు. **అవనిగడ్డ:** మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో అవనిగడ్డ పార్టీ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే దీక్షలు మంగళవారానికి 21వ రోజుకు చేరుకున్నాయి ఈ దీక్షలో మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామానికి చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండ లి వెంకట్ రామ్ దీక్షలను ప్రారంభించారు దీక్షలో కనకాల సత్యం బాబు కొల్లూరి వాసు దోవ ఏసు తండు గంగాధర్ మునిపల్లి చంద్రశేఖర్ మునిపల్లి చంటి మైనేని వెంకటేశ్వరరావు బొబ్బ వెంకటేశ్వరరావు సిరివోలు నరసింహారావు కాగిత రామారావు ఒడుగు వెంకటేశ్వరమ్మ ఒడుగు సరోజినీ గొడుగు సాయి సిద్ధార్థ లుక్కా శ్రీనివాసరావు కొల్లూరి బసవేశ్వర రావు బచ్చు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో ధర్నా

**ప్రజాశక్తి- నందిగామ :** నందిగామ పట్టణంలో ప్రతి రోజు మంచి నీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో మున్సిపల్ ఆఫీసు వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ నవ నందిగామంటే వారానికి ఒకసారి మంచినీరు ఇవ్వటమా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినా నందిగామ పట్టణ ప్రజలకు తాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కష్టానదికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న నందిగామ పట్టణంలో మంచినీరు సక్రమంగా అందక నందిగామ పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నవనందిగామ నిర్మాణం చేస్తామని గొప్పగా చెప్పుకుంటున్న ప్రజా, ప్రతినిధులు, స్థానిక నాయకులు ప్రజలకు రోజూ మంచినీరు ఇవ్వటం మీద ఏ మాత్రం శ్రద్ధ పెట్టలేదన్నారు. నందిగామ పట్టణంలో 89 కోట్ల వ్యయంతో ఎసియన్ గ్రాండ్స్ కింద మంచినీటి పథకం నిర్మించి నందిగామ ప్రజలకు ప్రతిరోజు మంచినీరు అందిస్తామని చెప్పి రెండుసార్లు శంకుస్థాపన చేశారని ఆరోపించారు. కానీ ఇంతవరకు ఒక్క పని కూడా సక్రమంగా జరగలేదని తెలిపారు. నందిగామ పట్టణంలో సగానికి పైగా వార్డుల్లో ప్రజలకు త్రాగునీరు అందటం లేదన్నారు. ధర్నా అనంతరం నందిగామ మున్సిపల్ కమిషనర్ జయరాంకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నందిగామ పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, వి.రవిశేఖర్, కరి వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, హస్సన్, కోలగాని కష్ణ, బత్తుల వెంకటేశ్వర్లు, శ్రీను, చంద్ర, మల్లేశ్వరి, పుల్లయ్య వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న నందిగామ వాసులు

## క్లెయిమ్ల పరిష్కారంలో ఐసిఐసిఐ లైఫ్ ఇన్సూరెన్స్‌కు అగ్రస్థానం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** క్లెయిమ్‌లను పరిష్కరించడంలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ అగ్రస్థానంలో ఉందని సంస్థ ప్రతినిధి కె.నాగేశ్వరరావు తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంచి బీమా ఎంపికలో కీలకమైన అంశాలలో క్లెయిమ్‌ల పరిష్కారంలో తమ సంస్థ ముందుంటుందని తెలిపారు. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ఇన్సూరెన్స్ 97.90 శాతం సెటిల్‌మెంట్ రేషియో అత్యుత్తమ కస్టమర్ సర్వీస్ అందచేస్తుందని తెలిపారు. కస్టమర్లు, వారి కుటుంబాలకు చేసిన వాగ్దానాలను సంస్థ క్రమం తప్పకుండా నెరవేరుస్తుందని తెలిపారు. కంపెనీకి సంబంధించి క్లెయిమ్ ఫర్ ష్యూర్ కార్యక్రమం ద్వారా అవసరమైన అన్ని పత్రాలు సమర్పించిన వారికి ఒక్క రోజులే అర్హత గల డెత్ క్లెయిమ్‌లు పరిష్కరిస్తున్నామని తెలిపారు.


అప్సర్‌కు పార్టీ కండువా కప్పుతున్న ఎంఎల్ఎ

## కాంగ్రెస్ నుండి వైసిపిలోకి చేరికలు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** స్థానిక 56వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేట ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ అప్సర్ స్థానిక కార్పొరేటర్ యలకల చలపతిరావు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక భవానీపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైకాపాలో చేరారు. పార్టీలో చేరిన షేక్ అప్సర్‌కు తన అనుచరులకు మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రబ్బానీ, గురు నాయుడు, 52వ డివిజన్ వైకాపా ఇంచార్జీ తంగెళ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల సందర్శన

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల పరిధిలోగల రంగాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల, కస్తూరిబా పాఠశాలలను ఏపీ ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాపరెడ్డి తనిఖీలు చేశారు. ఆహారాన్ని పరీక్షించి అంతా బావుందని ఇదే విధంగా పిల్లలకు మంచి ఆహారం వండి వడ్డించాలని సూచించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు తీసుకునే ఆహారంలో ప్రభుత్వం ఒక మెడిసిన్ ఉందని అది మీరు విడిగా తీసుకోలేరని దాన్ని మీకు నేరుగా ఆహారంలో కలిపి ఇస్తున్నారని అదేమిటో తెలుసా అని అడిగి దాని గురించి విద్యార్థులకు క్షుప్తంగా ఐరన్, విటమిన్స్, గుర్చి వివరించారు. సమస్యలు ఏమైనా ఉంటే చెప్పండి ఎవరికి భయపడనవసరం లేదని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. అంతా బావుంది అని విద్యార్థులు సమాధానం చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు.


విద్యార్థులతో ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాప్ రెడ్డి

## మహిళా చట్టంపై సావిత్రి హర్షం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న మహిళా బిల్లును రాష్ట్రపతి ఆమోదించడం పట్ల భారత మహిళామండలి మాజీ అధ్యక్షురాలు తాడువాయి సావిత్రి, ప్రస్తుత సెక్రటరీ తాడువాయి శశిరేఖ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దేశజనాభాలో సగభాగంగా వున్న మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. దేశానికి రాష్ట్రపతి కూడా ఒక మహిళ కావడం మహిళల శక్తిసామర్థ్యాలకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఇప్పటికే మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడం ఆలస్యమైందని అన్నారు. వచ్చే 2024 ఎన్నికల నుంచే చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని వారు విజ్ఞప్తిచేశారు.


తాడువాయి సావిత్రి

## సభ్యత్వ కిట్లు అందజేత

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇంటింటికి క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షుడు పోలిశెట్టి తేజ ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క కార్యకర్త ఇంటికి వెళ్లి సభ్యత్వ కిట్లు ఇచ్చారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, పార్టీ ఒక మ్యానిఫెస్టోను భవిష్యత్తులో ఇబ్రహీం పట్నం మండలంలో కార్యకర్తల కార్యచరణపై సూచనలు చేశారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాశక్తి - తిరువూరు :** మండలంలోని లక్ష్మీపురం పాలశీతల కేంద్రంలో తిరువూరు అస్టర్ రమేష్ (అమరావతి) ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ సాంబశివ మూర్తి మాట్లాడుతూ కష్ణ మిల్క్ యూనియన్ రైతుల పక్షపాతని, వారికి అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు వారు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. రైతులకే కాకుండా పాల సొసైటీలో పనిచేసే వేతన కార్యదర్శులకు, సిబ్బందికి కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.


వైద్య శిబిరానికి హాజరైన స్థానికులు


జగ్గయ్య పేటలో


మైలవరంలో

# దస్తావేజులేఖర్ల నిరసన

**ప్రజాశక్తి మైలవరం:** రిజిస్ట్రేషన్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకువచ్చిన 2.0 వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ దస్తావేజు లేఖరుల రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు మైలవరంలోని దస్తావేజు లేఖర్లు స్థానిక సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం వద్ద చేస్తున్న నిరసన కార్యక్రమం మంగళవారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు దస్తావేజు లేఖరులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన రిజిస్ట్రేషన్ విధానం వల్ల దస్తావేజు లేఖర్లకు పనిభారం ఎక్కువ అవుతుందని ఒక్కో రిజిస్ట్రేషన్‌కు గంటల తరబడి సమయం పడుతుందని దీనివల్ల దస్తావేజు లేఖరులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఐదు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖర్లు నిరసన చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోతే నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైలవరంలోని పలువురు దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు. **జగ్గయ్య పేట:** జగ్గయ్యపేట లేఖరులు పెన్‌డౌన్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రిజిస్ట్రేషన్ విధానంలో కొత్త సాఫ్ట్‌వేర్ 2.0 ఎక్కించారు. పాత సాఫ్ట్‌వేర్ పద్ధతిలోనే రిజిస్ట్రేషన్ చేయాలని కొత్త విధానం వెనక్కి తీసుకోవాలని కోరుతూ మూడోరోజు మంగళవారం జగ్గయ్యపేట సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ప్రతినిధి మాడపాటి కిషోర్ బాబు, కిరణ్, ఆదుర్ర నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, రమేష్, పెద్ద మాల్లేష్, ఉమ, శ్యామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమం సోమవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా న్యూ జనరేషన్ యూనిటీ నిర్వాహకులు వినయ్ విద్యార్థులతో కలిసి గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో ఉచిత విద్య అభ్యసిస్తూ, ఎస్.కె.పి.వి.వి హిందూ హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న సోమేశ్వర కార్తీక్ భారత్ వికాస్ పరిషత్ సంస్థ వారు నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన (జనరల్ నాలెడ్జ్) పోటీల్లో పాల్గొని మూడవ ర్యాంకు సాధించాడు.

**విద్యార్థుల రక్తదానం:** రక్తదానం మహాదానమని పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి పి. లక్ష్మణస్వామి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని వన్‌టౌన్ కొత్తపేటలో గల పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (స్వయం ప్రతిపత్తి) కళాశాలలోని ఎన్.యస్. యస్ విభాగ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆంధ్ర హాస్పటల్స్‌కు చెందిన డాక్టర్ అచ్యుత్ బాబు సహకారంతో కళాశాల ప్రాంగణంలో మంగళవారం రక్తధాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో సుమారు 40 మందికి పైగా పాల్గొని రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు వారు స్టీల్ వాటర్ బాటిల్సి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి పి. లక్ష్మణస్వామి, కళాశాల ప్రిన్సిపల్ డా. జె. లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డా. ఎ. పతాంజలి శాస్త్రి, ప్లేస్మెంట్ డైరెక్టర్ డాక్టర్ యస్. మణికంఠ పర్యవేక్షించారు.


నివాళులర్పిస్తున్న విద్యార్థులు, తదితరులు

# కొనసాగుతున్న టిడిపి నిరసనలు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** టిడిపి పశ్చిమ కార్యాలయంలో 20వ రోజు 50వ డివిజన్ అధ్యక్షులు కొప్పుల గంగాధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాల ఈశ్వర్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షకు బేగ్ సంఘీభావం తెలిపారు. **జగ్గయ్యపేట:** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు, అరెస్టులను నిరసిస్తూ పట్టణంలో 25 రోజులుగా జరుగుతున్న దీక్ష శిబిరంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, గోపినేని పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామినేని కిషోర్ ఆధ్వర్యంలో గోపినేనిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు గింజుపల్లి వీరబాబు, అలసాకాని నవీన్, గ్రామ మాజీ సర్పంచులు బొబ్బిళ్ళపాటి ప్రసాద్, ఎర్ర నాగులు స్వామి సారథ్యంలో గోపినేనిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున దీక్షను చేపట్టారు. వీరికి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ దీక్షను ప్రారంభించారు. ఈ దీక్షకు సంఘీభావంగా గ్రామ, పట్టణ, నియోజకవర్గ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.


జగ్గయ్యపేటలో...


వన్‌టౌన్‌లో...

**మైలవరం :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు మంగళవారం సాయంత్రం మైలవరం పురవీధుల్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. నూజివీడు రోడ్‌లో రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షాపరులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ పట్టణం రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 21వ రోజు రిలే నిరాహార దీక్ష మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు.

# ప్రైవేటీకరణ విధానాల్ని ఉపసంహరించుకోండి

## కార్మిక కర్షక ఐక్యవేదిక ఆధ్వర్యంలో మానవహారం

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, బహుదేశ కార్మిక పోరాటాలకు సంఘీభావంగా కార్మిక కర్షక ఐక్యవేదిక కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రేవతి సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు మాట్లాడుతూ మనువాద, మతోన్మాద బిజెపి ప్రభుత్వం నుంచి భారత రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానం నుండి కాపాడుకొనుటకు మరో స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాలని, ఇది కార్మిక, కర్షక, ప్రజల ఐక్యత పోరాటాలతో సాధ్యమవుతుందన్నారు. ఈ దేశంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయని పరిస్థితి నెలకొందన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగాలు ఇవ్వని పరిస్థితి ఉందని, దేశంలో నిరుద్యోగం మరింత పెరుగుతుందని, కార్మికుల కనీస వేతనాలు కోసం ఆందోళన చేస్తే వాటిని అణచివేసే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య హక్కులను ఖూనీ చేస్తున్నాయన్నారు. ఎఐటియుసి జిల్లా నాయకులు లింగం ఫిలిప్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను మానుకోవాలన్నారు. తెలుగు రైతు సంఘం నాయకులు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ చారిత్రిక రైతు పోరాటం సందర్భంగా రైతులపై పెట్టిన తప్పుడు కేసులను ఇప్పటికైనా ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. ఏఐఎఫ్టీయూ న్యూ నాయకులు వెంకట్రామయ్య మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీలకు ఇచ్చిన జగన్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనిన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయుసి నాయకులు కె.చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి పవన్, సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, ఎల్ఐసి యూనియన్ మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్, టీ చంద్రపాల్, బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు ఎ.ఏడుకొండలు, యునస్, ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్.ధనుంజయరావు, పి నాగయ్య, అంగన్వాడి నాయకురాలు టి.సుజాత పాల్గొన్నారు.

## నాడునేడు పనుల్లో అవకతవకలపై విచారణ

**ప్రజాశక్తి-గన్నవరం:** గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో నాడు నేడు నిధుల దుర్వినియోగంపై విద్యాశాఖ అధికారుల విచారణ మంగళవారం జరిగింది. ఈ పాఠశాలలో నాడు నేడు నిధుల దుర్వినియోగం వ్యవహారంలో హెచ్ఎం కీలక పాత్ర పోషించారని జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు ఎండి గౌసాని సీఎంఒ కు ఫిర్యాదు చేశారు. అక్కడ నుంచి వచ్చిన ఉత్తర్వుల ప్రకారం గుడివాడ డివైఈవో పద్మ రాణిని విచారణకు పంపగా ఆమె పాఠశాలకు వచ్చి విజిట్ చేయడంతో పాటు నాడు నేడు పనులకు ఖర్చుపెట్టిన వివరాలు వాటి తాలూకా బిల్లులు మొత్తం పరిశీలన చేయడంతో పాటు వాటిని తమకు అప్పగించాలని చెప్పారు. నిధుల దుర్వినియోగం వ్యవహారం పై ఫిర్యాదులు రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణకు వచ్చినట్లుగా ఆమె చెప్పారు. నాడు నేడు పనుల్లో మొదటి విడత, రెండో విడతలో జరిగిన పనులకు సంబంధించి పెట్టిన ఖర్చులు బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నివేదిక పైకి పంపుతామని వివరించారు. ఇదే వ్యవహారంలో గతంలో ఓ అధికారి వచ్చి విచారణ చేసిన తర్వాత నివేదిక ఇవ్వకుండా మధ్యలో వైదొలిగిన విషయం తెలిసిందే.


బిల్లులు పరిశీలిస్తున్న అధికారిణి



## బెరాక మినిస్ట్రీస్ ఆర్థిక సహాయం

**ప్రజాశక్తి-చల్లపల్లి:** స్థానిక సన్ ఫ్లవర్ కాలనీలో నివాసం ఉంటున్న ప్రైవేట్ ఉపాధ్యాయులు ఒడుగు శంకరరావు కుమారుడు పృధ్వీ శంకర్ రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయాన్ని ఏపీ పిటిఎల్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బట్టు శ్యామ్ ప్రసాద్ బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్‌పాల్ దృష్టికి తీసుకురావడంతో మంగళవారం రూ.40 వేలు ఆర్థిక సహాయాన్ని మండల విద్యాశాఖ అధికారి పరస వెంకటేశ్వరరావు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రదీప్, ప్రయివేటు టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లా ఫణిబాబు, జి.నాగజ్యోతి పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం

**ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:** బాపులపాడు మండలం బిళ్లనపల్లి గ్రామానికి చెందిన తాత శివకృష్ణ ఇంటి నిర్మాణం నిమిత్తం దేవినేని కష్ణకిషోర్ మంగళవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. బిళ్లనపల్లి గ్రామంలో ఎవరు ఇల్లు కట్టుకున్నా సిమెంట్ బస్తాలు అందిస్తానని కిషోర్ ఈ సందర్భంగా తెలిపారు.

# కెవికె శాస్త్రవేత్త రేవతికి అవార్డు

**ప్రజాశక్తి-ఘంటసాల:** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల నందు సస్యరక్షణ శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్న డా. కె.రేవతికి 2023వ సంవత్సరానికి యువ వ్యవసాయ శాస్త్రవేత్తగా అవార్డు వరించింది. పిహెచ్‌డిలో నువ్వుల పంటలో ఆశించే వెర్రి తెగులుపై చేసిన పరిశోధన, పి.జిలో కంది పంటలో కాయ ఈగపై చేసిన పరిశోధన మరియు రైతుల అభివృద్ధికి సస్యరక్షణ విభాగంలో చేపట్టిన వివిధ శిక్షణా కార్యక్రమములు, వంగ, టమాట, మినుము వంటి పంటలలో చేసిన క్షేత్ర పరిశోధనలు, మినుము, వరి, మొక్కజొన్న పంటలలో చేపట్టిన ప్రథమ శ్రేణి ప్రదర్శనలు పరిగణించుకుని ఈ పురస్కారం అందుకున్నట్టు తెలిపారు. చెన్నై నగరంలో డాక్టర్ వసంత రాజ్ డేవిడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఐదవ జాతీయ సదస్సులో ఈ అవార్డు అందుకున్నట్టు డా.కె.రేవతి వివరించారు. యువ శాస్త్రవేత్త అవార్డు అందుకున్న డాక్టర్ రేవతికి ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.పి.శ్రీలత, శాస్త్రవేత్తలు మంజువాణి,



నవీన్, కృష్ణవేణి, వెంకట కుమారి, యశ్వంత్ కుమార్, రైతులు తదితరులు అభినందనలు తెలిపారు.

## పంట నమోదు తప్పనిసరి

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్:** మండలంలో పంట నమోదు పక్రియ పూర్తి కావచ్చినదని, గ్రామ రైతులందరు వేలి ముద్ర ద్వారా కానీ, గ్రామం వెలుపల వున్న రైతులు మొబైల్ నెంబర్‌కి వచ్చే ఒటిపి ద్వారా పంట నమోదు పక్రియ పూర్తి చేయాలనీ, ఇలా చేయడం వల్లే ధాన్యం కొనుగోలుకు అలానే ఇన్సూరెన్స్ వర్తింప చేయటానికి వీలవుతుందని అందువల్ల రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి అన్నారు. మంగళవారం గూడూరు మండలం లోని ఆకులమన్నాడు గ్రామ రైతుభరోసా కేంద్రంలో జిల్లా వనరులు కేంద్రం మచిలీపట్నం వారు స్థానిక మండల వ్యవసాయ శాఖ ద్వారా రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఈక్రాప్ చేసిన కొందరి పొలాలను పంట నమోదు తనిఖీ చేసారు. జిల్లా వనరులు కేంద్రం డిడి జ్యోతిరమణి మాట్లాడుతూ తొందరపడి రైతులు ఇస్టానుసరం ఎరువులు పురుగు మందులు వాడి ఆర్థికంగా నష్టపోవద్దని, వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని తెలియచేసారు. ఈ కార్ర్యమంలో మండల వ్యవసాయ అధికారి జి వి శివప్రసాద్, ఆర్‌బికె చైర్మన్ షేక్ ఫైజుల్ రెహమాన్ పాల్గొన్నారు.



# పాఠశాలకు క్రీడా సామాగ్రి బహూకరణ

**ప్రజాశక్తి-ఘంటసాల:** ఘంటసాల మండల పరిధి గోగినేనిపాలెం ఎన్.జి.రంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు నాదెండ్ల బసవేశ్వరరావు స్కూల్ అసిస్టెంట్(ఫిజిక్స్) మాస్టారు, ఎన్.సుధాకరరావు మాస్టారు స్కూల్ అసిస్టెంట్(బయలాజికల్ సైన్స్) మాస్టారు, ఇరువురు కలసి పాఠశాలలో నిర్వహించబడుతున్న అథ్లెట్స్ ను ప్రోత్సహించటం కోసం షుమారు మూడువేల రూపాయలు విలువచేసే 10 జావెలిన్ కర్రలను పాఠశాల విద్యార్థులకు బహుకరించినట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు తెలియజేశారు. ఈ జావెలిన్ కర్రలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు చేతులమీదుగా విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. దాతలు ఇద్దరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు కతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గరికిపాటి మారుతి ధన్యవాదాలు తెలిపారు.



## నేడు మచిలీపట్నంలో 'జగనన్నకు చెబుదాం'

**ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా):** నేడు బందరు నియోజకవర్గానికి సంబంధించి మచిలీపట్నంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం, శుక్రవారం ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సంబంధిత మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. ఈ నెల 4వ తేదీన అనగా నేడు బుధవారం బందరు నియోజకవర్గానికి సంబంధించి మచిలీపట్నంలో జడ్పీ మీటింగ్ హాలులో ఉదయం 10:30 గంటలకు జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.


వీడియో సమావేశంలో కలెక్టర్

# ఓటర్ల జాబితా సవరణ వేగవంతం : కలెక్టర్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** జిల్లాలో ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం చురుకుగా కొనసాగుతున్నదని, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎంకే మీనా మంగళవారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ జిల్లాల్లో ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమానికి సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహణ - తీసుకున్న చర్యలు, ఫారం-6, 7, 8 పెండెన్సీ , ఎనామలీస్ వెరిఫికేషన్, ఫోటో ఓటర్ గుర్తింపు కార్డుల జనరేషన్, తొలగించిన ఓట్ల రివెరిఫికేషన్, అనర్హ ఓటర్ల వెరిఫికేషన్ పై వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధుల ఫిర్యాదులు వాటిపై తీసుకున్న చర్యలపై సమీక్షించారు. కలెక్టర్ బంగ్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లాలో ఫోటో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం పురోగతి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. జిల్లాలో జరుగుతున్న ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం సంబంధించి ఇంటింటి వెరిఫికేషన్ పూర్తయిందన్నారు. ఓటర్ల జాబితాల ఇంటింటి వెరిఫికేషన్ లో ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని వారిని గుర్తించి, అట్టి వారి నుండి ఫారం- 6 సేకరించి ఓటరుగా నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు, మరణించిన ఓటర్ల ను తొలగించుటకు నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఫారం 6, ఫారం-7, ఫారం-8 ప్రస్తుత పరిష్కార స్థితి వివరించారు. ఫోటో ఓటర్ల జాబితాల సంక్షిప్త సవరణ కార్యక్రమంలో అనర్హత ఓటర్ల వెరిఫికేషన్ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న పరిష్కార చర్యలు గురించి కలెక్టర్ వివరించారు. ముడ వి సి రాజ్యలక్ష్మి, వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్‌ఓలు, ఎఈఆర్‌వోలు వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌గౌడ్‌కు సేవా నంది అవార్డు

**ప్రజాశక్తి-ఉయ్యూరు:** 'ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ (హైదరాబాద్)' వారిచే 'సేవా నంది' ప్రతిభా అవార్డు-2023ను సామాజిక కార్యకర్త ఉయ్యూరుకు చెందిన జంపాన శ్రీనివాసగౌడ్ అందుకున్నారు. జస్టిస్ డాక్టర్ జి.చంద్రయ్య, జస్టిస్ ఎమ్.ఎస్.కె. జైస్వాల్ చేతుల మీదుగా సికింద్రాబాద్లోని కిమ్స్ సన్షైన్ హాస్పిటల్లోని శాంతి ఆడిటోరియంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను రాజులపాటి రామచంద్రరావు, ఉయ్యూరు నగర పంచాయతీ కౌన్సిలర్లు జంపాన పూర్ణిమ, రాజులపాటి నాగేంద్రప్రసాద్, స.హ. చట్టం కార్యకర్త బేతపూడి జోగేశ్వరరావు, తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి తదితరులు అభినందించారు.



## ఓటర్ల జాబితా ఫిర్యాదులపై పరిశీలన : కలెక్టర్

**ప్రజాశక్తి - విజయవాడ :** ఓటర్ల జాబితాకు సంబంధించి రాజకీయ పార్టీలు అందించిన ఫిర్యాదులపై పూర్తి స్థాయిలో పరిశీలన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకి వివరించారు. సచివాలయంలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి మంగళవారం ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమం - 2024, రాజకీయ పార్టీలు సమర్పించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, అనోమలిస్, చనిపోయిన, డూప్లికేట్, బదిలీ చేయబడిన, నకిలీ ఓటర్ల జాబితాల వెరిఫికేషన్, ఎపిక్ కార్డ్ జనరేషన్, తదితర అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణలో భాగంగా 2022 జనవరి 6 నుండి 2023 ఆగస్టు 31వ తేదీ వరకు 1,59,497 ఓటర్ల తొలగింపు జరగగా, వాటిని ఎలాంటి ఇబ్బంది లేకుండా పునఃపరిశీలన పూర్తి చేశామన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం -2024లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి అనర్హుల ఓటర్లకు సంబంధించి 68,938 ఫిర్యాదులు రాగా, వాటికి సంబంధించి పరిశీలన తుదిదశలో ఉందన్నారను. ఈఏడాది ఏప్రిల్ 15 నుండి అక్టోబర్ 2 వరకు ఫారం - 6కు సంబంధించి 70,836 దరఖాస్తులు, ఫారం 7కు సంబంధించి 70,859 దరఖాస్తులు, ఫారం 8కు సంబంధించి 1,44,948 దరఖాస్తులు రాగా, ఎటువంటి పెండింగ్ లేకుండా పరిశీలన ప్రక్రియ వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా వాటిని పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో నిర్వహించిన ఇంటింటి సర్వేలో భాగంగా ఇంకా ఓటరుగా నమోదుకాని, డూప్లికేట్, షిఫ్టెడ్ ఓటర్లు, మరణించిన ఓటర్లకు సంబంధించి పరిశీలన తుదిదశలో ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరగా చేపడతామని వివరించారు. జిల్లాకు కొత్తగా ఈవీఎంలకు సంబంధించి యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్స్ (ఏటిపి) ఆఫ్ ఈవీఎంలో భాగంగా బెల్ కంపెనీ నుంచి వచ్చిన ఇంజనీర్లు ఈవీఎంలను పరిశీలించారన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులకు ఎప్పటికప్పుడు అన్ని వివరాలను తెలియజేస్తున్నామని కలెక్టర్ వివరించారు.

## గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రణాళిక రూపొందించండి

**ప్రజాశక్తి - విజయవాడ :** గ్రామ స్థాయిలో గ్రామస్తుల అవసరాలను గుర్తించి అభివద్ధి ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రణాళిక రూపకల్పనపై ఎంపిడివోలు, ఎపిఎంలతో మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ వరకు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించుకోవాలని అన్నారు. ఈనెల 7వ తేదీలోగా మండల స్థాయిలో ఎంపిడివోలు, ఎపియంలు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించుకొని ఆయా గ్రామల నుండి వచ్చిన అవసరాలను శాఖల వారీగా క్రోడీకరించి మండల ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. దీనిని ప్రత్యేక పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎలుకల నిర్మూలనకు చర్యలు : కలెక్టర్

**ప్రజాశక్తి - విజయవాడ :** జిల్లాలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టి పంటలను కాపాడుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ఎస్ డిల్లీరావు అన్నారు. సమగ్ర ఎలుకల యాజమాన్యంలో భాగంగా బ్రోమోడయోలోన్ ఎలుకల మందును ఉపయోగించి సామూహిక ఎలుకల నివారణపై రైతులకు అవగాహన కల్పించే పోస్టర్, కరపత్రాలను మంగళవారం ఆయన నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా లక్షా 32 వేల 250 ఎకరాల్లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టాలన్నారు.

## కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలి

### డబ్ల్యుఎఫ్‌టియు ఆవిర్భావ దినోత్సవంలో నేతలు

**ప్రజాశక్తి - విజయవాడ :** వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్ల్యుఎఫ్‌టియు) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయవాడ లెనిన్ సెంటర్‌లో సిఐటియు, ఎఐటియుసి, ఎఐఎఫ్‌టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మానవహారం చేపట్టారు. కార్మిక సంఘాలు చేపట్టిన కార్యక్రమానికి రైతు సంఘాల నాయకులు సంఘీభాగంగా పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా, మనదేశంలో ప్రభుత్వాలు కార్మిక ఉద్యమాలపై నిరంకుశత్వం, అణచివేత చర్యలకు పాల్పడుతున్నాయని నేతలు విమర్శించారు. ప్రజాస్వామ్య, కార్మిక హక్కుల రక్షణకు పోరాటాలను ఉధృతం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఏ.వి.నాగేశ్వరావు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్, ఎఐఎఫ్‌టియు (ఎన్) రాష్ట్ర నాయకులు జె.కిషోర్ కుమార్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు కార్మికులు అనుభవిస్తున్న చట్టాలు అనేక పోరాటాలు ద్వారా వచ్చాయన్నారు. ఈనేపథ్యంలో డబ్ల్యుఎఫ్‌టియు 78వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని, దానికోసం పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, కె.సుబ్బరావమయ్య, రాష్ట్ర కార్యదర్శులు ఆర్.వి నరసింహారావు, డి.రమాదేవి, కెఆర్‌కె.మూర్తి, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ.వెంకటేశ్వర రావు, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, సెంట్రల్ సిటీ నాయకులు కె.దుర్గారావు, ఎం.బాబురావు, వై.సుబ్బారావు, టి.ప్రవీణ్, సుబ్బారెడ్డి, రైల్వే నాయకులు నరసింహారావు, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, వెంకటసుబ్బయ్య, ఎం.సాంబశివరావు, శైలజ, ఎఐఎఫ్‌టియు నాయకులు లక్ష్మణ, రైతు సంఘాల నాయకులు వడ్డే శోభనాధేశ్వరరావు, వై.కేశవరావు, వి.కష్ణయ్య, పి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## 'తూర్పు'లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** తూర్పు నియోజకవర్గ పరిధిలో 3వ డివిజన్ గణేష నగర్ కాలనీలో మంగళవారం రూ.39.50 లక్షలతో పలు అభివద్ధి పనులకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బిటి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, 3వ డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవలిక, విఎంసి అధికారులు, డివిజన్ అధ్యక్షులు టీపీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జంక్షన్ల అభివృద్ధికి చర్యలు : దినకర్

**ప్రజాశక్తి - విజయవాడ :** నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం అజిత్ సింగ్ నగర్, కండ్రిక తదితర ప్రాంతాల్లో పర్యటించారు. పారిశుధ్యం, గ్రీనరీ అభివద్ధిపై అధికారులను వివరాలు అడిగితెలుసుకొని పలు ఆదేశాలిచ్చారు. 15వ ఆర్థిక సంఘం ఎయిర్ పొల్యూషన్ గ్రాంటు కింద నూజివీడు రోడ్డు లో పోలీసు జంక్షన్ నుండి కండ్రిక జంక్షన్ వరకు 500 మీటరు పొడవు రోడ్డు పక్కన నిర్మిస్తున్న పెవర్ బ్లాక్స్, సైకిల్ ట్రాక్, ఫూత్‌పాత్ ఏర్పాటు పనులను పరిశీలించారు. అలాగే సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్ ఐకానిక్ పార్కులో జరుగుతున్న అభివద్ధి పనులను పర్యవేక్షించారు. ఐకానిక్ ప్లాజా పార్కుల్లో ఓపెన్ జిమ్, బ్యాడ్మింటన్, ఫాస్ట్ ట్రాక్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ఎక్సెల్ ప్లాంట్లోని మొత్తం 9 ఎకరాల స్థలంలో 14, 15వ ఆర్థిక సంఘాల నిధులు, కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.10 కోట్లతో ఈ పార్కు నిర్మాణం జరుగుతోందన్నారు. ఈపర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాఫ్ట్స్‌మెన్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాశక్తి - విజయవాడ :** సాంకేతిక శిక్షణ సంస్థ ద్వారా అర్హులైన అభ్యర్థులు ఈ ఏడాది డిసెంబర్లో నిర్వహించే శిక్షణా పథకాన్ని సద్వినియోగించుకోవాలని రాష్ట్ర ఉపాధి, శిక్షణా సంస్థ సంచాలకులు బండి నవ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్‌నకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెండేళ్ల నిడివిగల కోర్సులకు గతంలో 2018లో ప్రవేశం పొందిన ఏదైనా ట్రేడ్‌నకు సంబందించిన అభ్యర్థులు శిక్షణ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. నవంబరు 9వ తేదీలోగా సంబంధిత రుసుము చెల్లించాలని, ఇతర వివరాల కోసం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ సంప్రదించాలని సూచించారు.

## శాలివాహనుల సంక్షేమానికి కృషి : కలెక్టర్

**ప్రజాశక్తి - విజయవాడ :** శాలివాహను (కుమ్మరి)లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారిని అభివృద్ధి వైపుకు నడిపించేలా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. రాష్ట్ర కుమ్మరి/శాలివాహన సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ యం పురుషోత్తం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా సంక్షేమ కమిటీ సభ్యులు, చైర్మన్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం జిల్లా సంక్షేమ కమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా, సిపి, జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్, జిల్లా గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టు డైరెక్టర్, డిపిఒ, డిబిసిఎస్‌సిఎస్ లిమిటెడ్ ఇడి, మున్సిపల్ కమిషనర్, డిస్ట్రిక్ట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సభ్యులుగా కమిటీ ఏర్పాటైంది. కలెక్టర్‌ను కలిసిన వారిలో శాలివాహన సంక్షేమ సంఘం జిల్లా సభ్యులు పి.చెన్నయ్య, టి దుర్గాప్రసాద్, ఆర్ కృష్ణయ్య పాల్గొన్నారు.

## మొబైల్ కోర్టులో జరిమానా

**ప్రజాశక్తి - విజయవాడ :** కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి వి.విజయ్ కుమార్ రెడ్డి మంగళవారం సర్కిల్-1 ఆఫీసులో మొబైల్ కోర్టు నిర్వహించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొని నిబంధనలకు విరుద్ధంగా చెత్త రోడ్లపై వేసేవారు, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టేవారు, రోడ్ల పై పెంపుడు జంతువుల్ని ఉంచేవారు, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించే వారిపై కేసులు పెట్టిన మొత్తం 17 మందిపై మొబైల్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. నిబంధలనకు ఉల్లంఘించిన వారికి రూ.5,720 జరిమానా విధించారు. మరోసారి ఇలా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

## గ్రీన్ ఎనర్జీవైపు అడుగులు

**(మొదటి పేజీ తరువాయి)**

శ్రీకారం చుట్టాయన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సులభ వాయిదాలపై వాహనాల కొనుగోలుకు బ్యాంకుల నుండి రుణాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. మామూలు ద్విచక్ర వాహనాలకు రూ.100 ఖర్చు చేసి లీటర్ పెట్రోల్‌తో కేవలం 45 కిలో మీటర్లు మాత్రమే ప్రయాణించగలుగుతారని, రూ.25 ఖర్చుతో విద్యుత్ వాహనాలను రీచార్జ్ చేసుకుని 100 కిలో మీటర్లు ప్రయాణించే అవకాశం ఉంటుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2030 నాటికి పెట్రోల్ వాహన వినియోగాన్ని తగ్గించి విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. నెడ్‌క్యాప్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డ్కెరెక్టర్ ఎస్. రమణారెడ్డి మాట్లాడుతూ కాలుష్య రహిత రాష్ట్రం ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు లక్షకు పైగా విద్యుత్ ద్విచక్రవాహనాలు రిజిస్ట్రర్ అయినట్లు చెప్పారు. కలెక్టర్ డిల్లీరావు విద్యుత్ వాహనాలు ముద్దు.. పెట్రోల్ వాహనాలు వద్దు.., విద్యుత్ వాహనాలను వినియోగిద్దాం.. కాలుష్యాన్ని నివారిద్దాం.. నినాదాల ప్లకార్డులను ప్రదర్శించి విద్యుత్ వాహనాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం నెడ్‌క్యాప్ అధికారులు ఉద్యోగులతో కలిసి స్వయంగా ద్విచక్ర వాహనాన్ని నడిపారు. ఈకార్యక్రమంలో నెడ్‌క్యాప్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు, డా. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్పెషల్ ఆఫీసర్ డా వెలగా జోషి, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బుచ్చిరాజు, ధనలక్ష్మి బ్యాంక్ మేనేజర్ జి.సురేఖ పాల్గొన్నారు.




బందరులో దీక్షలకు మద్దతు తెలుపుతున్న కొల్లు రవీంద్ర

# కొనసాగిన దస్తావేజు లేఖర్ల దీక్షలు

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

వైసిపి ప్రభుత్వం తీసుకున్న నూతన రిజిస్ట్రేషన్ 2.0 వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దస్తావేజు లేఖరులు, అసిస్టెంట్ల, డిటిపి ఆపరేటర్లు జిరాక్స్ సెంటర్ల నిర్వహకులు మనుగడ ప్రశ్నార్థకం గా మారిందని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు.ప్రభుత్వం తీసుకున్న నూతన రిజిస్ట్రేషన్ 2.0 నీ వ్యతిరేకిస్తు మచిలీపట్నం దస్తావేజు లేఖరులు చేపట్టిన పెన్ డౌన్,మరియు నిరవధిక నిరసన దీక్ష శిబిరాన్ని రవీంద్ర సందర్శించి దస్తావేజు లేఖర్ల కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ తీసుకువచ్చిన నూతన రిజిస్ట్రేషన్ విధానము వలన ఆంధ్ర రాష్ట్రం లో వేలాదిమంది దస్తావేజు లేఖరులు, అసిస్టెంట్ల, డిటిపి ఆపరేటర్లు జిరాక్స్ సెంటర్ల నిర్వహకుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో జీవనోపాధిని కోల్పోతున్న దస్తావేజు లేఖరులు రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వచ్చి ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు లేఖరుల నిర్వహించే ఆందోళనలకు టిడిపి పూర్తి మద్దతు నిస్తుందన్నారు. అనంతరం జాయింట్ సబ్ రిజిస్టర్ జగన్ మోహన్ రావు కి సమస్యను వివరించి ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దస్తావేజ లేఖర్ల సంఘ అద్యక్షులు వాడపల్లి బాలజి సువర్ణ కుమార్, సర్దార్ రహిం, ఎన్ తుకారాం, వి.వేణుగోపాల్‌రావు, ఎం యుగసారథి, ఎన్. ఇందు ప్రసాద్ పాల్గొన్నారు. **అవనిగడ్డ:** మండలంలోని దస్తావే లేఖర్లు చేపట్టిన పెన్డౌన్ కార్యక్రమం మంగళవారానికి 18 వ రోజుకు చేరుకుంది రిజిస్ట్రేషన్ శాఖలో ప్రవేశపెట్టిన ప్రైమ్2.0 విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ అవనిగడ్డ సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట దస్తావేజు లేఖరులు గత 18 రోజులుగా నిరవధిక పెన్డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు వీరిని అనుసరించి ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలోని అన్ని ఆఫీసులందు దస్తావేజ్ లేఖర్ల పెన్డౌన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆందోళనకారులు తెలిపారు అందువల్ల ఈ క్రొత్త ప్రేమ్2.0 విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు అధికారులు దీనిపై వెంటనే స్పందించకపోతే ఉద్యమం మరింత ఉధతం చేస్తామని దస్తావేజు లేఖరులు తెలిపారు.

## స్టార్ వనితగా రజితనాయుడు

**ప్రజాశక్తి-గుడివాడ**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో జరిగిన స్టార్ వనిత టివి షో లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన వనిత పాల్గోన్నారు. అన్ని విభాగాల్లో మన గుడివాడ రజిత జొన్నలగడ్డ శ్రీనివాసరావు (గుడ్లవల్లేరు ఏఎస్ఐ) కుమార్తె, అలాగే గుడివాడ వాస్తవ్యులు గరికిపాటి రాజశేఖర్ కోడలు గరికపాటి రజిత భార్గవ్ విజయం సాధించింది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్టార్ వనిత షోలో గుడివాడకు చెందిన రజిత భార్గవ్ విజయం సాధించడం మన గుడివాడకు గర్వకారణం అని శ్రీ విజయ దుర్గ దేవస్థానం కమిటీ చైర్మన్ నైనవరపు శేషుబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థాన కమిటీ సభ్యులు రజిత భార్గవ్ ను సత్కరించి, అభినందించారు.



# షూటింగ్ బాల్ కృష్ణాజిల్లా జట్లు ఎంపిక



**ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం):** కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పెద్ద ఆవుటపల్లిలోని శ్రీ సాయి శ్రీనివాస విద్యానికేతన్‌లో కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల బాలికల జిల్లా జట్ల ఎంపికలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ సాయి శ్రీనివాస పాఠశాల అధినేత సాయి అధ్యక్షతన ఎంపికల కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసిప్రారంభించారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ క్రీడలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు అతి విద్యార్థి ఎదుగుదలలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ క్రీడలు శారీరక దఢత్వానికి మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని నిత్యం వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు. సాయంత్రం కష్ణా జిల్లా షూటింగ్ బాల్ సంఘ కార్యదర్శి విజయ్ కుమార్ గోగులముడి మాట్లాడుతూ షూటింగ్ బాల్ క్రీడకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, షూటింగ్ బాల్ క్రీడా కేంద్ర ప్రభుత్వ విద్య ఉద్యోగాలలో కూడా ఉందని అన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 18 19 తేదీలలో తిరుపతి జిల్లా పీలేరులో జరగబోయే అంతర్ జిల్లాల షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం క్రీడా సమాఖ్య ఇంచార్జి ధనియాల నాగరాజు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కోలా నాగభూషణం, పెద్ద ఆవుటపల్లి ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గంప రాంబాబు, ఎస్ టి వి ఆర్ మున్సిపల్ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుల వెంకటరావు, సూరంపల్లి ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బాపట్ల శాంతికిరణ్, శ్రీదేవి, సాయి శ్రీనివాస వ్యాయామ ఉపాధ్యాయులు గాంధీ, గణేశ, వీరబాబు, మౌనిక, హరిబాబు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులు సాంబశివరావు మృతి

**ప్రజాశక్తి-గన్నవరం:** సిపిఎం గన్నవరం సీనియర్ నాయకులు, ఆర్టీసీ రిటైర్డ్ కండక్టర్ పొందూరి సాంబశివరావు (70) మంగళవారం గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆర్టీసీలో కండక్టర్‌గా ఉద్యోగం చేస్తూ సిఐటియు అనుబంధ సంఘమైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్‌లో నాయకుడిగా సుదీర్ఘకాలం పనిచేశారు. రిటైర్డ్ అయిన తర్వాత సిపిఎం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పాటుపడ్డారు. ఆయన సతీమణి అమెరికాలో ఉండటం వల్ల ఆమె వచ్చేవరకు సాంబశివరావు భౌతికకాయాన్ని చిన్న అవుటుపల్లి పిన్నమనేని హాస్పటల్ మార్చురీలో పెట్టారు. అంతకుముందు సాంబశివరావు భౌతికకాయాన్ని సిపిఎం నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, అనుమోలు వెంకటేశ్వరరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.



## 200 మందికి అన్నదానం

**ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్:** శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రసాద వితరణకు కానుమోలు గ్రామానికి చెందిన నరహరశెట్టి గంగాధర్ రావు దంపతులు సహకరించారు. 200 మంది స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నరహరశెట్టి గంగాధరరావు దంపతులు దేవాలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్‌ను సన్మానించారు.



## పవన్‌కల్యాణ్‌ను కలిసిన రావి

**ప్రజాశక్తి-గుడివాడ:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో సోమవారం రాత్రి మచిలీపట్నంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నాయకులను కలుపుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఎటువంటి భేదాభిప్రాయాలకు తావు ఇవ్వద్దన్నారు. కొడాలి నానిని ఓడించి ఇంటికి పంపే వరకు జనసేన, టిడిపి కలిసి అవిశ్రాంతంగా పోరాడాలని సూచించారు.



## ఆరోగ్యకర సమాజానికి కృషి : కలెక్టర్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వైద్య సేవలు అందించి ఆరోగ్యకర సమాజానికి కషి చేస్తుందని వైద్యాధికారులు సిబ్బంది ఎంతో బాధ్యతగా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్లో నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్ శాఖ అధికారులతో జరిపిన సమీక్ష సమావేశంలో వివిధ అంశాలపై మాట్లాడారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎం, ఆశా వర్కర్, వాలంటీర్లు తాము జరిపిన సర్వే ప్రకారం వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు తరలించి వారందరికీ చికిత్స అందించేలా మరింత కషి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. 13 సంవత్సరాల వయసు నుంచి 18 సంవత్సరాల లోపు బాలికలకు రక్తహీనత, జగనన్న ఆరోగ్య సురక్ష, డెంగ్యూ మలేరియా తదితర సీజనల్ వ్యాధులపై తీసుకుంటున్న చర్యలు, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ అంబులెన్స్, గర్భిణీ స్త్రీలు బాలింతలకు పౌష్టికాహారం, బాల్య వివాహాల తదితర అంశాలపై అధికారుల నుంచి వివరాలు సేకరించారు. క్రానికల్ డిసీజ్ కేసులు గుర్తించారా? ఎక్కువగా ఏ ఏ జబ్బులతో రోగులు శిబిరానికి వస్తున్నారని ? వైద్యులను ప్రశ్నించగా సీజనల్ వ్యాధుల పైన అధికంగా కేసులు నమోదు అవుతున్నాయని వారు కలెక్టర్ కు తెలిపారు. ఇంటింటికీ వాలంటీర్లు, ఏ ఎన్ ఎం ల ఆరోగ్య సర్వే తో పాటు గ్రామ సచివాలయ పరిధిలోని సిడి ఎన్సిడి సర్వే జాబితా వివరాలు ఆధారంగా రోగులను గుర్తించి ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకుండా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆరోగ్య శ్రీ క్రింద అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ఆసుపత్రులపై శిబిరానికి వచ్చే రోగులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ డాక్టర్. జి. గీతాబాయి, రాష్ట్రీయ బాలస్వామ్య కార్యక్రమ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రత్నగిరి,ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, డివైఈవో సుబ్బారావు, జిల్లా మలేరియా అధికారి బి.రామారావు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించి 600 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే ఇంటింటికి , సిహెచ్ఓలు, ఎఎన్ఎంలు, వాలంటీర్‌లు నిర్వహించిన సర్వేలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారిని ఈ క్యాంపుకు తీసుకోని వచ్చి వారికి, క్రాప్ మిత్ర సిబ్బందికి ప్రభుత్వ వైద్యులు మరియు వైద్య సిబ్బందిచే పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, సర్పంచ్ కటికల జ్యోతిలత, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, తాసిల్దార్ అబ్దుల్ రహమాన్, ఈవోపీఆర్డి దిలీప్ కుమార్, ఉప సర్పంచ్ గరికపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికిసర్పంచ్ డొక్కు సాంబశివ వెంకన్న బాబు ఆధ్వర్యంలో పెద్దఅవుటపల్లి పిహెచ్‌పి డాక్టర్ హిమబిందు డాక్టర్ మనోహర్ రెడ్డి స్పెషల్ డాక్టర్లు మధు వంతి యామిని కంటి నిపుణులు పాల్గొన్నారు. ఎంపీపీ అనగాని రవి శిబిరాన్ని ప్రారంభించారు. జడ్పిటిసి ఎఇ రాణి, ఎంపీటీసీ ప్రశాంతి, ఉప సర్పంచ్ శివ ప్రసాదు పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్:** బాపులపాడు మండలం శేరినరసన్నపాలెం గ్రామంలో వైద్యశిబిరాన్ని శెరినరసన్నపాలెం సర్పంచ్ అడపా అంజిబాబు ప్రారంభించారు. 425 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యరగొర్ల నగేష్, జెడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు చిర్రా అంజిబాబు, కె. సీతారాంపురం సర్పంచ్ చెన్నుబోయిన వేంకట మహాలక్ష్మి పాల్గొన్నారు. **పెదపారుపూడి:** వానపాముల గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపును మంగళవారం పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రారంభించారు. ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి సుమారు 118 రకాల మందులను అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, సర్పంచి పాతూరి రమేష్, పునుకొల్లు శివరాం ప్రసాద్, గోళ్ల సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.**ఘంటసాల:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగపర్చుకోవాలని ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు అన్నారు. చిట్టూర్పు సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 424 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు తుమ్మల మురళీకష్ణ, గ్రామ సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కె.వి.సుబ్బారావు, శ్రీకాకుళం పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని పాల్గొన్నారు. **తోట్లవల్లూరు:** మండలంలోని దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జడ్పిటిసి జొన్నల రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పీహెచ్‌సి వైద్యాధికారిని డాక్టర్ సాయి ప్రసన్న ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి, సర్పంచి మరీదు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**పమిడిముక్కల:** కమలేశ్వరపురం ఉన్నత పాఠశాలలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యోలా నాగమణి, కార్యదర్శి విద్యాధర కపిలేశ్వరపురం, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మమత పాల్గొన్నారు. **గుడివాడ:** గుడివాడ రూరల్ మండలంలోని బొమ్ములూరు గ్రామ సచివాలయంలో ఎంపీపీ గద్దె పుష్ప రాణి చేతుల మీదగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కే.ఆంజనేయులు, ఎంపిడివో కుమారి వెంకటరమణ పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో...



తోట్లవల్లూరులో...



పెదపారుపూడిలో...




మాట్లాడుతున్నడాక్టర్ పి.వి. దుర్గారాణి

## అకస్మాత్తుగా నొప్పి... అశ్రద్ధ వద్దు...

### ప్రముఖ శస్త్ర వైద్య నిపుణులు పి.వి. దుర్గారాణి

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ :** అకస్మాత్తుగా కడుపు నొప్పి రావడం, పేషెంట్ పరిస్థితి తారుమారు అవడం, బాధతో విలవిలలాడటం ఉన్నపుడు వెంటనే సరైన డాక్టరుకు చూపించాలని ప్రముఖ శస్త్ర వైద్య నిపుణులు డాక్టర్ పి.వి.దుర్గారాణి అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ సమరం అధ్యక్షతన మంగళవారం 'ఎమర్జన్సీ సర్జరీ అవసరమయ్యే పరిస్థితులు' అనే అంశంపై ఆరోగ్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఏదైనా నొప్పి అని ఉన్నపుడు వేడి అనో, వాతం అనో, మరొకటి అనో గృహ వైద్యం చేయకుండా డాక్టరుకు చూపిస్తే సరైన చికిత్స జరుగుతుందన్నారు. చాలా వరకు సర్జరీ చేసి మూలకారణాన్ని నివారించాల్సి వస్తుందన్నారు. అత్యవసర వైద్యం విషయంలో ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మారు అధ్యక్షత వహించగా స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మానవహారం

**ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం:** కొండపల్లి ఇండస్ట్రియల్ ప్రాంతంలో సిఐటియు ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వ్యవస్థాపక దినోత్సవ స్ఫూర్తితో కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులకు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు లారీ ట్యాంకర్ల డ్రైవర్స్ కీ కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కామాంధుడిని శిక్షించాలని నిరసన

**ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం :** కొటికలపూడి గ్రామంలో 6 సంవత్సరాల బాలికపై అత్యాచారం చేసిన కామాంధుడు బోళ్ళ కోటేశ్వరావుపై తక్షణమే దిశా చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో గాంధీ బొమ్మ వద్ద ఐద్వా, డివైఎఫ్ఐ, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాలిక అత్యాచార ఘటనపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలపై బాలికలపై రాష్ట్రవ్యాప్తంగా అనేక ఘటన జరుగుతున్నా కామాంధులకు సరైన గుణపాఠం రావట్లేదని తక్షణమే మహిళలు బాలికలపై అత్యాచార ఘటనలపై చట్ట పరంగా కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వత్తి సంఘాల రాష్ట్ర నాయకులు ఎ.విఠల్‌రావు, ఐద్వా జిల్లా కమిటీ నాయకులు బి.రామసీతా, మండల అధ్యక్ష కార్యదర్శులు కె.బేబీసరోజినీ, ఎల్.పార్వతి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి షేక్ బాషా, సిఐటి యు నాయకులు కొండలరావు బాబ్జి నారాయణ, మహిళా సంఘం నాయకులు వెంకట్రావమ్మ రమణమ్మ చిట్టెమ్మ పాల్గొన్నారు.

## ప్రొఫెసర్‌కు భాస్కర్‌కు స్వాభిమాన్ సమ్మాన్ పురస్కారం

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ జి. సహాయ భాస్కర్‌కు దివ్యాంగజన్ స్వాభిమాన్ సమ్మాన్ - 2023 అవార్డు లభించింది. గాంధీ జయంతి రోజున న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అవార్డును సహాయ భాస్కర్‌కు కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖా మంత్రి ధర్మేంద్ర అందచేశారు. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. కళాశాల విద్యార్థులు సహాయ భాస్కర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జి.ఎ.పి. కిషోర్ మాట్లాడుతూ వికలాంగుల సాధికారతకు ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా, ఆంధ్రా లయోలా కళాశాలలో ప్రత్యేక అవసరాలు గల వ్యక్తుల కోసం ఉన్నత విద్య ప్రాజెక్టు కో ఆర్డినేటర్‌గా పనిచేస్తూ సేవలను అందించారన్నారు.

# అథ్లెటిక్స్‌లో కెబిఎన్ విద్యార్థి ప్రతిభ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థి అత్యంత ప్రతిభను కనబరిచి బహుమతిని సాధించారని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో విద్యార్థినికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నారాయణరావు మాట్లాడుతూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో తమ కళాశాల విద్యార్థి సుభాష్ హైజంప్‌లో 1.65 మీటర్లు ఎత్తు ఎగిరి రజిత పతకాన్ని సాధించాడని పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన పోటీల్లో బహుమతిని పొందారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థిని, అతనిని తీర్చిదిద్దిని ఫిజికల్ డైరెక్టర్ డీ. హేమచంద్రరావులను కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్‌లు అభినందించారు.



విద్యార్థి సుభాష్‌ను మెడల్, సర్టిఫికెట్‌తో అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నారాయణరావు తదితరులు

# క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఉద్యోగాలు

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ :** క్యాంపస్ ప్లేసెమెంట్స్‌లో కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారని కెఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ తెలిపారు. అమెరికాకు చెందిన నూటానిక్స్ అనే అంతర్జాతీయ కంపెనీలో రూ.50.57 లక్షల వార్షిక వేతనంతో కూడిన ఉద్యోగాలకు ఏడుగురు విద్యార్థులు ఎంపికై మరోసారి రికార్డు సష్టించారని చెప్పారు. విజయవాడ మ్యూజియం రోడ్డులోని కెఎల్ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చివరి ఏడాది పూర్తి చేసుకుంటున్న విద్యార్థులు ప్రాంగణ ఎంపికలో భాగంగా అంతర్జాతీయ కంపెనీ అయిన నూటానిక్స్ కంపెనీలో మంచి వార్షిక వేతనంతో ఉద్యోగాలు ఇవ్వడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. తమ వర్సిటీలోని డీన్, డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులను అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్దడంతో విద్యార్థులు ఈ విజయం సాదించారని వారిని పేర్కొన్నారు. విద్యార్థులు చదువు పూర్తి చేసుకోకముందే వారికి అత్యధిక వార్షిక ప్యాకేజీతో కూడిన ఉద్యోగాలు రావడం ఆనందంగా ఉందన్నారు. యూనివర్సిటీ ఉద్యోగాల కల్పన డీన్ డాక్టర్ ఎన్‌బివి ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులకు వందశాతం ఉద్యోగాలను అందించే లక్ష్యంతో తమ అధ్యాపకులు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ, స్నేహపూర్వకమైన వాతావరణంలో విద్యార్థులను ప్రపంచ స్థాయి నాయకులుగా తయారు చేయడం కెఎల్ యూనివర్సిటీ ప్రధాన లక్ష్యమన్నారు. అత్యధిక వేతనంతో ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులు ఎం.సుజితలక్ష్మి, రంగు ఉషశ్రీ, ఎం.జాహ్నవి లక్ష్మి, వి.శ్రావ్య చందనలు పాల్గొని మాట్లాడుతూ, తమకు నాణ్యమైన విద్యతో పాటు ఉన్నతమైన ఉద్యోగాలను అందించి భవిష్యత్తుకు భరోసా అందించారని కెఎల్‌యు అధ్యాపకులకు వారి తల్లిదండ్రులతో కలిసి ధన్యవాదాలు తెలిపారు.




ఉద్యోగాలు పొందిన విద్యార్థులు

# నేడు నిరుద్యోగ సమస్యపై రాష్ట్ర సదస్సు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** రాష్ట్రంలో నిరుద్యోగ యువత సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోందని, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విమర్శించారు. ఈనెల 4వ తేదీ రాజమండ్రి ఆహ్వానం హాలులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికై ప్రత్యామ్నాయ విధానాతో రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చాక 5 లక్షల చిన్న మధ్య తరహా పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. దానివల్ల మరింత నిరుద్యోగం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు కె. సూరిబాబు, పి. రాజు, సీతయ్య, ఎన్, గురప్ప, స్వప్న, లక్ష్మి, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** నిరుద్యోగ యువత సదస్సు రాజమండ్రిలో జరుగుతున్న సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఇబ్రహీంపట్నం కామ్రేడ్ వెలగా లక్ష్మణ రావు భవన్‌లో నిర్వహించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం యువతకు తీరని ద్రోహం చేసిందని, యువతకు ఉద్యోగాలు ఎక్కడని సిపిఎం మండల కార్యదర్శి ఎం.మహేష్ ప్రశ్నించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఎన్నికల హామీల్లో భాగంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఉత్తుత్తి హామీలు ఇచ్చి ఉద్యోగాలు లేకపోతే యువతను బజ్జీలు వేసుకోమని చెప్పి యువకుల్ని బిజెపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ యువత కోసం సిపిఎం ప్రత్యామ్నాయ విధానాలను తీసుకొచ్చేందుకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు అనేక పోరాటాలను నిర్వహిస్తుందని దానిలో భాగంగానే రాజమండ్రిలో ఈనెల 4 తేదీన 10గంటలకు రివర్ బే హాల్‌లో గోదారి గట్టు వద్ద సదస్సు నిర్వహిస్తుందని నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి షేక్ బాషా మండల అధ్యక్షుడు బి.కష్ణరాయలు, సిపిఎం సీనియర్ నాయకులు ఎ.విఠల్ రావు, కొండలరావు, నారాయణ, బాబ్జి శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




వన్‌టౌన్‌లో పోస్టర్ విడుదల దృశ్యం




ఇబ్రహీంపట్నంలో పోస్టర్ విడుదల

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాశక్తి - విజయవాడ :** స్థానిక 3వ డివిజన్ గణేష నగర్ కాలనీలో రూ.39.50 లక్షల పలు అభివద్ధి పనులకు నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్ బెల్లందుర్గతో కలిసి మంగళవారం నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధిలో భాగంగా తూర్పు నియోజకవర్గ పరిధిలో పలు అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం 3వ డివిజన్‌లో రూ.39.50 లక్షలతో బి.టి రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో నియోజకవర్గ పరిధిలో మిగిలిపోయిన పనులను కూడా పూర్తి చేయుట జరుగుతుందని అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 3వ డివిజన్‌లో పర్యటించినప్పుడు స్థానిక ప్రజలు రోడ్లు అవసరాన్ని తమ దష్టికి తీసుకురాగా తక్షణమే కౌన్సిల్ లో పెట్టి నిధులు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, వైసిపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవలిక, అధికారులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో జైలు

**విజయవాడ :** హత్యాయత్నం కేసులోని నిందితునికి న్యాయస్థానం రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. పోలీసులు వివరాల ప్రకారం స్థానిక సత్యనారాయణ పురం భానునగర్ కు చెందిన సింగరాతి హేబేలు అనే నిందితుడిపై నేరం రుజువైనం దున మంగళవారం ఏడో అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ యస్.నాగేశ్వర రావు నిందితునికి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. మాచవరం పోలీస్ స్టేషన్ లో నమోదైన క్రైం.నెం776/2021 సెక్షన్307 ఐపిసి కేసులో బాధితుడిచ్చిన పిర్యాదు మేరకు మాచవరం పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మాచవరం పోలీస్ స్టేషన్ అధికారులు భానునగర్‌కు చెందిన సింగరాతి హేబేలు నున్న చెరువు సెంటర్ వద్ద అదుపులో నికి తీసుకుని అరెస్ట్ చేసి కోర్ట్ లో ప్రవేశ పెట్టారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి న్యాయమూర్తి జైలు శిక్ష విధించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.జేమ్స్, సిఎంఎస్ ఇన్‌స్పెక్టర్ అప్పటి మాచవరం ఎస్ఐ వి.వెంకటరావు, సిఎంఎస్ సిబ్బంది పర్యవేక్షణలో 10మందిసాక్షులను విచారించారు.

### జీవిత ఖైదు, జరిమానా

స్థానిక సత్యనారాయణపురం రైల్వే క్వార్టర్సుకు చెందిన కండెల్లి శేఖర్ అనే అతనిపై నేరం ఋజువైనందున ఎనిమిదవ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ డి.లక్ష్మి నిందితునికి జీవిత ఖైదు, మరో రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. పోలీసులు వివరాల ప్రకారం క్రైం.నెంబర్ 345/2018 సెక్షన్ 302 ఐపిసిగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సత్యనారాయణపురం పోలీస్టే షన్ గతంలోని ఇన్స్పెక్టర్ పి.కనకారావు 2018 జులై 17న నిందితుడైన సత్యనారాయణ పురం రైల్వే క్వార్టర్స కు చెందిన కండెల్లి శేఖర్‌ను అరెస్ట్ చేసి కోర్ట్‌లో హాజరు పరిచారు. నింది తుడిపై నేరం రుజువైనందున 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ డి.లక్ష్మి జీవిత ఖైదు, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరు పున ఇన్ చార్జ్ డిప్యూటీ డైరెక్టర్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డా. జి కళ్యాణి సిఎంఎస్. ఇన్స్పెక్టర్, అప్పటి సత్యనారా యణ పురం సబ్ ఇన్స్పెక్టర్ జి.రమేశ్, ఇన్‌స్పెక్టర్ పి.కనకారావు, సిఎంఎస్ సిబ్బంది పర్యవేక్షణలో 15 మంది సాక్షులను విచారించారు.